# ఇంటర్వ్యూ

కె.కె. రామయ్య

అది సుబ్బారావు 18వ ఇంటర్వ్యూ. అంత ఖచ్చితముగా ఎలా తెలుసునంటే, సుబ్బారావుకు ఒక అలవాటు వుంది. తాను పెట్టిన ప్రతి అప్లికేషనుకీ ఎంత ఖర్చు అయిందో ఒక పుస్తకములో వ్రాస్తాడు. అందుకోసం పాత నోట్సు పుస్తకములో మిగిలిపోయిన తెల్లకాగితాలను చించి ఒక పుస్తకము లాగా మడచి కుట్టాడు, కొంచే రూపాయి ఖర్చు అవుతుందనే ఉద్దేశ్యముతోటి. డబ్బు విషయంలో సుబ్బారావులంత జాగ్రత్తగా వుంటాడు. ఇంటర్ వ్యూ రాగానే దాని అప్లికేషన్ తాలూకూ ఖర్చు వ్రాసినచోట 'రెడ్ ఇంక్' తో 'టిక్' చేస్తాడు. (ఉద్యోగము వచ్చిన తరువాత 'గ్రీన్ ఇంక్' తో టిక్ చేయాలనే ఉద్దేశ్యముతో.)

'ఇంటర్వ్యూ' పదకొండు గంటలకు. ముందుగా వెళితే ఏదైనా వుపయోగం వుండవచ్చని పది గంటలకల్లా అక్కడకు చేరాడు సుబ్బారావు.

మేనేజర్ రూమ్ తలుపుతీసి బయట స్టూల్ మీద 'బీడీ' కాల్చుకుంటూ కూర్చున్నాడు ప్యూన్ పరమానందం. ప్రక్కనే వున్న బెంచీమీద కూర్చున్నాడు సుబ్బారావు. అప్పుడే వచ్చిన ఆఫీస్ స్టాఫ్ ఫైల్స్ తీస్తూ 'దినచర్య' మొదలుపెట్టారు. కొద్దిమంది మాత్రము కారిడార్‌లో అటూఇటూ తిరుగుతున్నారు.

చుట్ట కాల్చుకుంటూ కూర్చున్న గేట్‌కీపర్ ఆంజనేయులు మాటిమాటికి రోడ్డుకేసి చూస్తున్నాడు మేనేజరు కారు వస్తుందేమోనని. కాని, ఆ రోజు కారు చెడిపోవడంతో రిక్షా ఎక్కి వచ్చేశాడు మేనేజర్. గేటు దగ్గరగా వచ్చి ఆగిన రిక్షాలో మేనేజరును చూసి ఉలిక్కిపడి చుట్టపారేసి 'నమస్కారం' చేస్తూ రిక్షా పోయేందుకు వీలుగా గేటు తీశాడు.

గేటు దగ్గర ఆంజనేయులు అంత వినయంగా నమస్కారము చేసేసరికి, ఏదో అనుమానము కలిగి రిక్షాలోనికి పరీక్షగా చూసి 'మేనేజర్'ను గుర్తుపట్టాడు పరమానందం. వెంటనే బీడీ పారవేసి కారిడార్‌లో కబుర్లు చెప్పుకుంటున్న 'స్టాఫ్'ను ఉద్దేశించి "మేనేజరు గారు వస్తున్నారు సార్" అన్నాడు. వాళ్ళు గబగబా ఆఫీస్ రూమ్‌లోని వాళ్ళ సీట్ల వద్దకు చేరారు.

రిక్షా కారిడార్‌కు దగ్గరగా వచ్చి ఆగింది. రిక్షాలో నుంచి దిగి ఫైల్స్ తీసి పరమానందం చేతికి ఇచ్చాడు మేనేజర్. వినయంగా నమస్కరించి ఆ ఫైల్స్ తీసుకుని మేనేజర్ రూమ్‌లోనికి వెళ్ళాడు పరమానందం.

మేనేజర్ రిక్షా వాడికి డబ్బులిచ్చి పర్స్ జేబులో వేసుకుని గ్లాసెస్ సరిచేసుకుంటూ తన రూమ్‌లోనికి వెళ్ళబోయాడు.

'ఇంటర్వ్యూ' చేసేది మేనేజర్ కాబట్టి 'అడ్వాన్స్‌డ్' గా వుంటుందని 'గుడ్‌మార్నింగ్' చెప్పాడు సుబ్బారావు, ఆయన తనవైపు చూడకపోయినా.

తనతో ఏదోపని వుండి వుంటుంది అనుకుని 'ఏమిటీ?' అని మేనేజరు అడిగేసరికి కంగారు పడ్డాడు.

'ఏమీలేదు సార్, ఇంటర్వ్యూకు వచ్చాను' అన్నాడు సుబ్బారావు క్రింద చూపులు చూస్తూ, కంగారు అణుచుకుంటూ.

'ఓహో' అంటూ జేబులు అన్నీ వెతికి ఇంతకు ముందు పర్స్ పెట్టిన జేబులో నుంచి ఖర్చీఫ్ తీశాడు మేనేజరు. కాని ఖర్చీఫ్‌తోపాటు బయటికి వచ్చి సుబ్బారావు చూపుల్లో పడిన పర్స్‌ను గమనించకుండా తన రూమ్‌లోనికి వెళ్ళాడు, ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ.

మేనేజరు లోపలికి వెళ్ళగానే ఆ పర్స్ చేతికి తీసుకుని అటుఇటు చూసి ఎవరూ లేకపోవడంతో పర్స్‌తెరచి లోపల ఎంత వున్నదో చూశాడు. నాలుగు వందల రూపాయిల నోట్లు, కొన్ని చిల్లర నోట్లు మొత్తం నాలుగు వందల యాభై రూపాయిలు వుండవచ్చు. తిరిగి పర్స్ మూసి ఏదో గుర్తుకువచ్చి 'చిదంబరం' గా నవ్వుకున్నాడు.

ఇంతలో మేనేజర్ రూమ్‌లో నుంచి బయటికి వచ్చిన పరమానందం పరుగెత్తినంత త్వరగా ఆఫీస్ రూమ్‌లోనికి ఏదో కాగితం తీసుకుని వెళ్ళాడు. అప్పుడు సుబ్బారావును గమనించేంత తీరిక పరమానందానికి లేదు.

అదే మంచి టైము అనుకుని వెంటనే మేనేజర్ రూమ్‌లోనికి వెళ్ళాడు సుబ్బారావు. ఏదో ఫైల్ చూసుకుంటున్న మేనేజర్ తన వైపు చూడగానే చిరునవ్వు నవ్వుతూ పర్స్ టేబిల్ మీద వుంచాడు.

టేబిల్ మీది పర్స్ చూడగానే ఏదో అనుమానం కలిగి జేబులు తడుముకుంటూ 'ఇది నీకు ఎక్కడ దొరికిందీ?' అంటూ ఆశ్చర్యంగా అడిగాడు మేనేజర్.

'బయట సార్, ఇప్పుడు మీరు లోపలికి వచ్చేప్పుడు...' అంటూ ఎంతో నిజాయితీగా చెప్పాడు సుబ్బారావు. అంతా విన్న మేనేజర్ సుబ్బారావుకు 'థాంక్స్' చెప్పి తిరిగి 'ఫైల్' చూసుకోసాగాడు.

ఇక తన పని అయిపోయిందనుకున్న సుబ్బారావు బయటికి వచ్చి బెంచీమీద కూర్చున్నాడు. ఇప్పుడు సుబ్బారావుకు ఎంతో ధైర్యంగా, ఆనందంగా వుంది. కారణం ఈ పోస్ట్ తనదేనన్న నమ్మకము. సుబ్బారావుకు గతం సినిమాలా కనుపించింది.

* * *

ఆ రోజు సాయంత్రం మూడు గంటలకు 'టీ' త్రాగుదామని జేబులోని రూపాయి బిళ్ళ తడుముకుంటూ బయలుదేరిన సుబ్బారావు ప్రక్కనే ఆగింది ఒక 'ఫియట్ కారు'. కారు డ్రయివ్ చేసుకువచ్చిన రాఘవను గుర్తుపట్టడానికి కొంచెం టైము పట్టింది సుబ్బారావుకు. ఆ కంగారులో వాణ్ణి 'ఏరా' అని పలుకరించాలో 'ఏమండీ' అని పలుకరించాలో అర్థంకాలేదు సుబ్బారావుకు. ఎంతయినా స్వంతకారు డ్రయివ్ చేసే 'స్టేటస్' లో వున్నవాడు.

ఈ లోపు రాఘవే, "ఏరా, ఏమి చేస్తున్నావ్?, ఎక్కడికి వెళుతున్నావ్?" అంటూ స్వతంత్రముగా



శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు విజేత (1984 సంవత్సరానికి) శ్రీమతి టంగుటూరి సూర్యకుమారికి 15వేల రూపాయిల అవార్డుచెక్కును బహూకరిస్తున్న ట్రస్టీ శ్రీమతిమహాలక్ష్మి

పలుకరించే సరికి కొంచెం స్థిమితపడ్డాడు.

'ఏమీ లేదురా, కాళీయేనూ, ఊర్కినే అలా వెళ్తున్నాను' అన్నాడు. తనూ ఏదో అడగాలి అన్నట్లుగా "ఏమిచేస్తున్నావ్?" అని అడిగాడు రాఘవను.

"ముందు కారు ఎక్కు, తరువాత మాట్లాడుకుందాం" అంటూ డోర్ తీసేసరికి తప్పనిసరయి 'గిల్టీ' ఫీలవుతూ మాట్లాడకుండా కారు ఎక్కాడు సుబ్బారావు.


రాఘవ, సుబ్బారావు ఇద్దరూ క్లాస్‌మేట్స్ ఇంటరులో. చదువంటె ఆసక్తిలేని రాఘవ, చదువవలసిన అవుసరంలేకపోవడంతో ఇంటరు తప్పడంతో తండ్రికి బిజినెస్‌లో తోడయ్యాడు.

ఇష్టం వున్నా లేకపోయినా 'వైట్‌కాలర్ జాబ్' కావాలంటే చదవాలి కాబట్టి చదివాడు సుబ్బారావు. ఇంటరు పూర్తి అయిన తరువాత ఒకటె రెండుసార్లు మాత్రమే కలుసుకున్నారు మిత్రులు. అదీ, ఓ అయిదు, పది నిమిషాలు మాత్రమే.

దగ్గరలోనే వున్న 'స్టార్' హోటలుకు తీసుకు వెళ్ళాడు రాఘవ. రోడ్డు మీద నుంచి వెళుతూ కాంపౌండ్ పైగా లోపలికి చూడడమేకాని, ఎప్పుడు ఆ హోటల్ లోనికి వెళ్ళి ఒక్క కప్పు కాఫీ కూడా త్రాగలేదు సుబ్బారావు.

లోపలికి వెళ్ళి కూర్చున్న తరువాత తాపీగా అడిగాడు రాఘవ, డిగ్రీ పూర్తి అయిందా? ఉద్యోగ ప్రయత్నం ఏదైనా చేస్తున్నావా?" అని.

డిగ్రీ పూర్తయి ఏడాదిన్నర అయిందనీ, ప్రస్తుతం ఉద్యోగ ప్రయత్నంలోనే వున్నాననీ చెప్పాడు సుబ్బారావు. ఇంతలో సర్వరు రావడంతో కావలసినవి 'ఆర్డర్' చేసాడు రాఘవ.




డ్రింక్ త్రాగడం పూర్తిచేసి, బిల్ పే చేయడానికి అందులో నుంచి తీసిన ఓ నోటు బిల్ ప్లేట్‌లో వుంచాడు. అప్పుడు చూశాడు సుబ్బారావు. ఇంకా అటువంటి వంద రూపాయిల నోట్లు చాలా వున్నాయి ఆ పర్స్‌లో. తను జీవితంలో అంత డబ్బు ఒక్కసారిగా ఎప్పుడూ చేతితో పట్టుకుని ఎరగడు.

ఇంతలో సర్వరు రావడంతో 'టిప్' వుంచి మిగతా చిల్లర తీసుకుని పర్స్‌లో పెట్టి తిరిగి ఆ పర్స్ జేబులో పెట్టుకున్నాడు రాఘవ. ఇద్దరూ కలిసి బయటకు వచ్చారు.

రాఘవ కారు ఎక్కబోతూ, ఏదో గుర్తుకు వచ్చిన వాడిలా పర్స్‌తీసి అందులోనుంచి వాళ్ళ కంపెనీ ఆఫీసు అడ్రసు కార్డు తీసి ఇచ్చి, నీవు రేపు ఈ అడ్రస్‌కు రా, నేను మా నాన్నగారితో మాట్లాడి, నీకు ఏదో ఒక ఉద్యోగం ఇచ్చేట్లు చూస్తాను' అన్నాడు.

'సరే', అన్నాడు సుబ్బారావు.

రాఘవ కారు కొంచెం దూరం వెళ్ళగానే తనూ బయలుదేరాడు సుబ్బారావు. రెండడుగులు వేసేసరికి ఏదో వస్తువు కాలికి తగిలి 'సర్'మంటూ ప్రక్కకు వెళ్ళింది. ఇష్టములేకుండా దాని వంకచూసిన సుబ్బారావు 'ఆత్రంగా' దాన్ని చేతికి తీసుకున్నాడు.

"అది రాఘవ పర్స్"

రాఘవ కారు కోసం చూశాడు సుబ్బారావు. అప్పుడే గేటు దాటుతూంది కారు. పరుగెత్తినా లాభం లేదు. రేపు ఆఫీసుకు వెళ్ళినప్పుడు ఇవ్వవచ్చు లెమ్మనుకుని 'పర్సు' జేబులో వేసుకున్నాడు సుబ్బారావు.

కాసేపు అటుఇటు తిరిగి ఇంటికి వెళ్ళిన సుబ్బారావుకు పర్స్‌లో ఎంత వున్నవో చూద్దామనిపించింది. తీసి లెక్కపెట్టాడు. పందొమ్మిది వందల యాభై రూపాయిలువున్నాయి. తిరిగి పర్స్ మూసి దాన్ని పెట్టిలో పెట్టాడు ఎవరూ చూడకుండా.

కొంచెం సేపటికి 'ఆ పర్స్ స్వంతం చేసకోవాలనే' దురాలోచన పుట్టింది సుబ్బారావుకు. అది క్షణాల్లో పెరిగి పెద్ద వృక్షంలాగా వ్రేళ్ళు పాతుకుపోయింది. దాన్ని తొలగించడం సుబ్బారావు వల్ల కాలేదు.

బాగా ఆలోచించాడు. పర్స్ తను తీసినట్లు రాఘవ గమనించలేదు. అసలు ఎప్పుడు? ఎక్కడ? పోయిందీ అతనికి గుర్తు తెలీక పోవచ్చు. ఒకవేళ హోటలు దగ్గర పోయిందని గుర్తుచేసుకున్నా తనే తీసాడన్న గ్యారంటీ ఏమీ లేదు. కాబట్టి తను స్వంతం చేసుకున్నా 'పరవాలేదు' అనుకున్నాడు. పర్స్ విషయం రాఘవకు చెప్పకూడదని నిశ్చయించుకున్నాడు.

రాఘవకు చెప్పినట్లుగా ఆ మరుసటి రోజే వాళ్ళ ఆఫీసుకు వెళ్ళలేదు. ఓ రెండు రోజులు ఆలస్యముగా వెళ్ళాడు. సుబ్బారావు వెళ్ళేసరికి రాఘవ ఆఫీస్‌లోనే వున్నాడు.

సుబ్బారావు కనుపించగానే నవ్వి, 'మొన్ననే వస్తావనుకున్నాను' అన్నాడు. 'ప్యూన్'ను పిలిచి ఛెయిర్ తెప్పించి కాఫీ తీసుకురమ్మన్నాడు. సుబ్బారావు కూర్చున్న తరువాత మార్క్సలిస్ట్, సర్టిఫికేట్స్ అన్నీ చూశాడు. ఇంతలో ప్యూన్ కాఫీ తేవడంతో ఇద్దరూ కలిసి కాఫీ త్రాగారు.

రాఘవ 'పర్స్' విషయం ఏమీ చెప్పకపోయేసరికి బహుశా మర్చిపోయి వుండవచ్చు అనుకున్నాడు.

ప్యూన్‌ను పిలిచి సుబ్బారావును వాళ్ళనాన్న దగ్గరకు తీసుకు వెళ్ళమన్నాడు, రాఘవ.

'నీవు కూడా వస్తే బాగుంటుందేమో' అన్నాడు సుబ్బారావు ముందుజాగ్రత్తగా.

"ఫరవాలేదు, ముందు నీవుపద, నేను తరువాత వస్తున్నాను" అని రాఘవ అనేసరికి ప్యూన్‌తో కలిసి రాఘవ తండ్రి ధనుంజయరావుగారి ఆఫీస్ రూమ్‌కు వెళ్ళాడు.

తను బయటే ఆగి సుబ్బారావును లోపలకు వెళ్ళమన్నాడు ప్యూన్.

లోపలకు వెళ్ళిన సుబ్బారావు తన పేరు చెప్పకోగానే 'రాఘవ' చెప్పిన వ్యక్తేనని గుర్తించారు ధనుంజయరావుగారు.

సుబ్బారావు తన సర్టిఫికేట్స్ వున్న ఫైల్ తీసి శివరావుగారికి ఇచ్చాడు. ధనుంజయరావుగారు సుబ్బారావుసర్టిఫికెట్స్ పరిశీలిస్తుండగానే వచ్చాడు రాఘవ.

తండ్రిసీటు ఎదురుగా వున్న ఛెయిర్లో కూర్చుని నిలబడిన మిత్రుణ్ణి, తండ్రినీ గమనిస్తున్నాడు.

సుబ్బారావు మార్క్సుకు తృప్తిపడిన ధనుంజయరావుగారు, "ఓ వారం తరువాత వచ్చి ఎపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకెళ్ళ"మన్నారు ఫైల్ సుబ్బారావుకు ఇస్తూ

సుబ్బారావు థాంక్స్ చెప్పేలోపున రాఘవ అరచి

నంతపనిచేశాడు 'వద్దు' అంటూ.

క్షణకాలం మిగిలిన ఇద్దరికీ ఏమీ అర్థం కాలేదు. ఆ తరువాత సుబ్బారావుకు ఏదో అర్థం అయికానట్లుంది.

"ఎందుకనీ?" ఆశ్చర్యంగా అడిగారు ధనుంజయ రావుగారు. రెండు రోజుల క్రితం రాఘవే తండ్రిని అడిగాడు 'తన మిత్రుడికి ఒక పోస్ట్ కావాలంటూ' కానీ ఇంతలోనే ఏమయిందీ అర్థం కాలేదు ఆయనకు.

తండ్రి మాట వినిపించుకోకుండా సుబ్బారావుతోటి అన్నాడు రాఘవ, 'నీకు ఇద్దామనుకుంది క్రొత్తగా ఓపెన్ చేయబోయే బ్రాంచిలో 'కాషియర్' పోస్ట్. ధ్దానికి నమ్మకమయిన వాళ్ళు కావాలి. అందుకని, తెలిసిన వాళ్ళను ఎపాయింట్ చేద్దామనే ఉద్దేశ్యముతో నిన్ను రమ్మన్నాను. నీవు రెండు సంవత్సరాలు క్లాస్‌మేట్‌వి. అలా అనే గుడ్డిగా నమ్మడం వ్యాపార లక్షణంకాదు. అందుకని కావాలనే నేను 'ఆ' పర్స్ క్రింద వేశాను. నీవు ధ్దాన్ని తీయడం కారు 'వ్యూ' మిర్రర్ లోనుంచి చూశాను. ఒక వేళ నీవు దాన్ని తీయకుండా వచ్చి వున్నట్లయితే నేనే వెళ్ళి దాన్ని తెచ్చుకునేవాణ్ణి. నీవుఇస్తా వనే నమ్మకంతో మానాన్నగారికి కూడా చెప్పాను. మా ఫ్రెండ్‌కీ ఉద్యోగం తప్పనిసరిగా ఇవ్వాలని'

వంచిన తలపైకి ఎత్తే శక్తి లేకుండా పోయింది సుబ్బారావుకు. ప్యూన్‌ను పిలిచి సుబ్బారావుతో పంపాడు 'డబ్బు'. లెక్కపెట్టి మరీ పర్స్ తీసుకురమ్మని. ఆ తరువాత తండ్రికి చెప్పాడు జరిగినది అంతా. కొడుకు వ్యాపార దక్షతకు లోలోపలే గర్వించారు ధనుంజయ రావుగారు.

బ్యాంకులో దాచుకున్న డబ్బు 'డ్రా' చేసి ప్యూన్‌కు ఇచ్చి పంపాడు సుబ్బారావు.

*   *   *

సుబ్బారావు ఈ లోకములోనికి వచ్చేసరికి అరగంట, అయింది. తన చుట్టూ గమనించాడు. అయిదారుగురు నిలబడి వున్నారు. ఓ యిద్దరు ప్రక్కనే బెంచీమీద కూర్చుని వున్నారు. అందరూ ఇంటర్‌వ్యూ కి వచ్చి నట్లున్నారు. దాని గురించే మాట్లాడుకుంటున్నారు. సాయంత్రం 4 గంటల కల్లా 'సెలెక్టెడ్ కాండిడేట్స్ పేర్లు నోటీసు బోర్డుమీద వుంటాయట. ఇంటర్‌వ్యూ మొదలు కావడానికి ఇంకా పావుగంట టయిమ్ వుంది.

ఇంటర్‌వ్యూకి వచ్చిన మిగతా, వాళ్ళను చూసి తనలోతనే నవ్వుకున్నాడు సుబ్బారావు. ఆ ఉద్యోగం తనకేవచ్చినట్లుగా క్రొత్త బట్టలు కుట్టించుకుని ఉద్యోగములో 'జాయిన్' అయినట్లుగా కలలు కన సాగాడు.

సుబ్బారావు ప్రక్కన కూర్చున్న వ్యక్తి అప్పటికి రెండుసార్లు ప్రయత్నము చేశాడు సుబ్బారావును పలుక రించడానికి. ఊహు... సుబ్బారావు ఈ లోకములో లేడని గమనించి తన ప్రయత్నము మానుకున్నాడు.

ఇంటర్‌వ్యూ మొదలు అయింది. 'తను ఒక్కడే వున్నాడు కాబట్టి 'పర్స్ ట్రిక్' ఉపయోగించాడు. ఇంకా ఎవరైనా వచ్చివుంటే 'ఏ ట్రిక్' ప్రయోగించేవాడో (నవ్వుకున్నాడు సుబ్బారావు).

ఇంటర్‌వ్యూకి వచ్చాను అనగానే 'పర్స్' క్రిందపడేసి లోపలికి వెళ్ళాడు. మళ్ళీ ప్యూన్‌ను బయటకు పంపి తను లోపలికి వెళ్ళేసరికి ఏమీ తెలియనట్లు ఫైల్ చూసుకుంటూ కూర్చున్నాడు. ఒకవేళ తనుగానీ పర్స్ తీసుకుని వెళ్ళబోయినట్లయితే ఖచ్చితముగా పట్టుకుని చివాట్లు పెట్టేవారు; అనుకున్నాడు సుబ్బారావు.

ఇంతలో తన పేరు పిలవడంతో సర్టిఫికేట్స్ వున్న ఫైలు పట్టుకుని ఆత్రముగా మేనేజర్ రూమ్‌లోనికి అడుగు పెట్టాడు సుబ్బారావు. వినయంగా విష్‌చేసి ఫైల్ మేనేజర్‌కు ఇచ్చాడు.

సర్టిఫికెట్స్ అన్నీ చూసి తిరగి ఆ ఫైల్ సుబ్బా రావుకు ఇస్తూ అడిగాడు మేనేజరు, 'పర్స్ నీకే కదూ! దొరికింది?' అంటూ.

ఈ ప్రశ్నతో సుబ్బారావులో ఆనందం విపరీతముగా పెరిగింది. లోపల స్థలం చాలక ఛాతీ పెంచేసి 'యస్సర్' అన్నాడు.


మేనేజరు తాపీగా వెనక్కి కూర్చుని, "చూడు సుబ్బారావ్, ఈ పోస్ట్ ఆల్‌రెడీ జి.ఎమ్. (జనరల్ మేనేజర్). గారి బావమరిదికి తెలిసిన వాళ్ళబ్బాయికి ఇవ్వబడింది. ఇదంతా, అంటే ఇంటర్‌వ్యూ చేయడం, అడ్వర్‌టైజ్ చేయడం అంతా నామమాత్రం. నీ నిజాయితీ చూసి చెబుతున్నాను. ఇంకెవరికీ చెప్పకు. నీవు సాయంత్రం వరకూ వెయిట్ చేయడం అన వసరం. ఇంకవెళ్ళిపోవచ్చు" అంటూ ముందుకు వంగి కళ్ళజోడు తీసి టేబిల్‌మీద వుంచాడు.

ఒక్కసారిగా కొండమీద నుంచి మాయం చేసినట్లు పెద్ద అగాథం సృష్టించినట్లూ' అయింది సుబ్బా రావుకు. పిచ్చిగా వెర్రిగా చూశాడు మేనేజరువైపు.

-ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ, వచ్చే ఏడుపు ఆపుకుంటూ 'స్ప్రింగ్' డోర్ తీసుకుని బయటకు వచ్చాడు సుబ్బారావ్.



# సమాచారమ్



## రామకృష్ణకి పురస్కారం

న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన విశ్వఅహింసా సమ్మేళనలో జంతు సంక్షేమానికి గణనీయంగా పాటుపడుతున్నందుకు గుర్తింపుగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ వి.ఆర్.కృష్ణఅయ్యర్ చే మెమెంటో పొందిన పీలా రామకృష్ణ. సదరు ప్రపంచ సమ్మేళనలోని ఒక సదస్సుకు అధ్యక్షత వహించి చేసిన ప్రసంగానికి ద్వితీయ అత్యుత్తమ ఉపన్యాసకుడుగా శ్రీ పీలా రామకృష్ణ ఎంపిక కాబడ్డారు. వీరు ఆంధ్రప్రదేశ్ జీవరక్షా సంఘానికి కార్యదర్శిగా, 'జీవబంధు' మాస పత్రికకు సంపాదకులుగా వున్నారు. గత 30 సంవత్సరాలనుంచి రాష్ట్రంలోను, రాష్ట్రేతర ప్రాంతాలలోను జంతు సంక్షేమానికి నిర్విరామం గా పాటుపడుతున్నారు.

## ఢిల్లీలో 'ఎర్రమట్టి'

దక్షిణ భారత నటీనట సమాఖ్య న్యూఢిల్లీవారి 27వ వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ ఆరవతేదీన స్థానిక ప్యారేలాల్ భవన్‌లో శ్రీ మాదాల రంగారావు చిత్రం 'ఎర్రమట్టి'ని ఆల్ ఇండియా ప్రిమియర్‌గా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు.భారత కమ్యూనిస్ట్‌పార్టీకార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు, కార్మిక నాయకుడు డాక్టర్ రాజబహా దూర్ గౌర్ ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రసంగించారు.

చిత్రనిర్మాత, నటుడు శ్రీ మాదాల రంగారావు, చిత్ర దర్శకుడు శ్రీ ధవళ సత్యం, ఛాయాచిత్ర దర్శ కుడు శ్రీ రామారావు కూడా ప్రసంగించారు. సంస్థ అధ్యక్షుడు శ్రీ జి.ఎమ్.రామారావు అధ్యక్షత వహిం చారు. శ్రీ మాదాల రంగారావు శ్రీ ధవళ సత్యం, శ్రీ రామారావులకు కార్మికమంత్రి శ్రీ అంజయ్య మొమెంటోలను బహూకరించారు.